# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 212 పేజీలు - 6 సోమవారం 24 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**
వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## సారా మరణాలపై స్పందించిన నిర్మలా సీతారామన్



**తొలి అక్షరం/ఢిల్లీ,జూన్ 23 :**సారా మరణాలపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. తమిళనాడులోని కళ్లకురిచ్చి జిల్లాలో కల్తీ సారా తాగా 56 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు.ఈ ఘటనలో 200 మందికి పైగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, వీరి పరిస్థితి విషమంగా ఉందని అన్నారు.ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.కల్తీ సారా ఘటనపై కాంగ్రెస్ ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం తనను విస్మయానికి గురిచేసిందని పేర్కొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లు
# ఏర్పాటుకు శ్రీకారం: సీఎం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 23:**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిది ద్దడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకుల పాఠశా లలను వేర్వేరు చోట్ల కాకుండా ఒకేచోట ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లను నిర్మించను న్నారు. పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్‌ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి భట్టి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులతో నేడు సమీక్షించారు. ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌ల నిర్మాణానికి ఆర్కిటె క్ట్స్ రూపొందించిన పలు నమూనాలను పరిశీలించారు. దాదాపు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలోని ప్రాంగణంలో ఈ సమీకృత గురుకులాల సముదా యం ఏర్పాటు చేయ నున్నారు. ఒకే చోట ఈ భవనాలు నిర్మించి మినీ ఎద్యుకేషన్‌హబ్‌గాఅభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బెయిల్ ఆర్డర్ స్టేపై సుప్రీంకోర్టుకు కేజ్రీవాల్



**తొలి అక్షరం/ఢిల్లీ,జూన్ 23 :**ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన రెగ్యులర్ బెయిల్‌పై హైకోర్టు స్టే విధించింది. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ షాక్‌కు గురైంది.తాజాగా ఆదివారం హైకోర్టు స్టేపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.సోమవారం విచారణ జరపాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు.కేజ్రీవాల్ తాజా పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా స్పందిస్తుందో చూడాలి.

## రాజకీయ వారసుడిని ప్రకటించిన మాయావతి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 23 :**బీఎస్పీ అధినేత్రి, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి తన రాజకీయ వారసుడిని మరోసారి ప్రకటించారు.పార్టీ బాధ్యతలను తన మేనల్లుడైన ఆకాశ్ ఆనంద్‌కు తిరిగి అప్పగించారు.గతేడాది డిసెంబర్‌లోనే తన రాజకీయ వారసుడిగా ఆకాశ్ ఆనంద్‌ని ప్రకటించిన మాయావతి.. మే నెలలో సార్వత్రిక ఎన్నికల వేళ కేసు నమోదు కావడంతో ఆయన్ను ఆ బాధ్యతల నుంచి తొలగించిన విషయం తెలిసిందే.రాజకీయ పాలన దీక్ష వచ్చేవరకు ఆయన్ను తప్పిస్తున్నట్లు పేర్కొన్నారు.అయితే,ఆదివారం సమావేశమైన పార్టీ నేతలు ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీకి ఎదురైన ఘోర ఓటమిపై సమీక్షించారు.ఈ నేపథ్యంలో ఆకాశ్‌ను పదవి లోంచి వివరాలు 2లో

## కేంద్ర మంత్రి సంజయ్ ఇల్లు ముట్టడి



### విద్యార్థులపై లాఠీచార్జి

**తొలి అక్షరం/కరీంనగర్,జూన్ 23 :**కరీంనగర్‌లో ఉద్రిక్తత నెలకొంది. కేంద్ర హోం సహాయ మంత్రి సంజయ్ ఇల్లును ముట్టడించారు. నీట్ పరీక్ష రద్దుపై స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులు లాఠీ ఛార్జి జరిపారు. ఈ సంఘటనలో పలువురికి సల్ప గాయాలు అయ్యాయి. అరెస్ట్, ఠాణకు తరలింపు తరలించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంట్లో ఉన్న సమయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బండి ఇల్లును ముట్టడి కార్యక్రమం చేపట్టడంతో కరీంనగర్ ఉద్రిక్తత నెలకొంది.నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని, ఎన్ టి ఎ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నీట్ విద్యార్థుల పట్ల ఎన్ డి ఎ ప్రభుత్వ వైఖరినీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ నీట్ సమస్య పై మాట్లాడకపోవడాన్ని నిరసిస్తూ అది వారం ఉదయం విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ క్యాంప్ ఆఫీస్ ముట్టడించారు. వివరాలు 2లో

## సిఎం అంటే కటింగ్ మాస్టరా..?:కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 23 :**

సిఎం అంటే కటింగ్ మాస్టరా..? అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రశ్నించారు. ప్రతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యకు కోతపెట్టడమే లక్ష్యమా..?.. సిఎం అనే పదానికి ఇదే సరికొత్త నిర్వచనమా..? ఎక్స్ వేదికగా నిలదీశారు. ఎన్నికల ముందు విచ్చలవిడిగా హామీలు ఇచ్చేసి.. ఇప్పుడు ఆ హామీల్లో కోతలు పెడుతున్నారంటూ దుయ్యబట్టారు. నాడు పరుగు పరుగున వెళ్లి రైతులను లోన్ తెచ్చుకోమన్నారని.. నేడు రూ.2 లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రూ.39 వేల కోట్లు.. ఇప్పుడు రూ.31 వేల కోట్లకు కటింగ్ పెట్టి కుదించారని మండిపడ్డారు. పాసుబుక్కులు లేవనే నెపంతో లక్షల మందికి శఠగోపం పెట్టే కుటిల ప్రయత్నం చేస్తే సహించమని హెచ్చరించారు. రేషన్ కార్డు సాకు చూపి.. లక్షల మందికి మొండిచెయ్యిచ్చే కుతంత్రం చేస్తే భరించమని పేర్కొన్నారు.ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారని కొంతమందికి.. చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారని ఇంకొంతమందికి.. శూన్యహస్తం చూపే చీకటి పన్నాగాన్ని చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మొన్న లక్షలాది మందిని రూ.500 సిలిండర్ పథకానికి దూరం చేశారని.. వివరాలు 2లో

## కౌశిక్ రెడ్డికి పొన్నం ప్రభాకర్ లీగల్ నోటీసు


2లో

## బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర






**తొలి అక్షరం/వరంగల్,23జూన్ :**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నియమించారు.ఆయన ఇటీవలే పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆశీస్సులతో రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన విజయం తెలిసిందే.బీసీ వర్గానికి చెందిన ఎంపీ రవిచంద్రను పార్లమెంటరీ పార్టీ ఉప నేతగా నియమించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు,బీసీలతో పాటు అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన మంత్రి సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్,23జూన్ :**భార్యను కోల్పోయిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఆదివారం మధ్యాహ్నం మంత్రి సీతక్క పరామర్శించారు.అల్వాల్ లోని ఎమ్మెల్యే సత్యం నివాసానికి చేరుకున్న సీతక్క సత్యం సతీమణి రూపాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మంత్రి సీతక్కని చూసి రూపాదేవి తల్లి బోరున విలపించారు.తల్లిని కోల్పోయిన పిల్లలను సీతక్క ఓదార్చారు.ఎమ్మెల్యే సత్యం,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## నేడు ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 23:**తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాలు నేడు విడుదల కానున్నాయి.మధ్యాహ్నం 2 గంటలకు ఇంటర్ బోర్డు ఫలితాలను రిలీజ్ చేయనుంది. విద్యార్థులు బోర్డు అధికార వెబ్ సైట్ results.cgg.gov.inలో ఫలితాలు చూసుకోవచ్చు.

## అప్పటి నుంచే అన్నయ్య అభిమానిని

**- కేంద్ర మంత్రి బండి సంజయ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 23 :**తాను విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే మెగాస్టార్ చిరంజీవి అభిమానినని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు.మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన ఆదివారం చిరంజీవిని కలిశారు.నా మంచి కోరుకునే అన్నయ్య మెగాస్టార్ చిరంజీవిని కలవడం ఆనందంగా ఉంది అని ఆయన ట్విటర్లో ఫొటోలు షేర్ చేశారు.



# నేడు హస్తినకు రేవంత్ మంత్రి వర్గ విస్తరణ పై చర్చలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 23 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. సోమ, మంగళవారం ఢిల్లీలోనే ఆయన ఉండనున్నారు. పార్లమెంట్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుకానున్నారు.దీంతోపాటు ముఖ్యమంగా మంత్రిమండలి విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక తదితర అంశాలపై చర్చించే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో అవకాశం ఉంది.పార్లమెంట్లో ప్రస్తావించాల్సిన రాష్ట్రానికి చెందిన అంశాలపై ఎంపీలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేయనున్నారు. లోక్సభ ఎన్నికలు ముగిసి పాలనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించిన సీఎం రేవంత్ త్వరలోనే మంత్రివర్గం విస్తరించనున్నట్లు సమాచారం.దీనిపై ఏఐసీసీ ముఖ్య నాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ లాంటి వారితో చర్చించినట్లు తెలిసింది.ప్రస్తుతం ముఖ్యమంత్రి కాకుండా మరో 11 మంది మంత్రివర్గంలో ఉన్నారు. సీనియర్ నాయకులు, ముఖ్యులు, శాసనసభ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికిచ్చిన హామీలను పరిగణలోకి తీసుకోవడంతో కొన్ని జిల్లాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కగా, కొన్ని జిల్లాలకు అసలు చోటు లభించలేదు. మొత్తంగా మరో ఆరుగురిని కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉండగా.. ప్రస్తుతం నలుగురికి అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది.మరోవైపు, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. మరికొందరు చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సీనియర్ నేతలు ఎవరైనా వస్తే వారికి మంత్రి పదవి లభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జూన్ నెలాఖరుకు లేదంటే జులై మొదటి వారంలో విస్తరణ ఉండొచ్చని సమాచారం.

# రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయాలి: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**తొలి అక్షరం/హుజూర్‌నగర్,జూన్ 23 :** గ్రామీణ రహదారుల నిర్మాణా న్ని త్వరితగతిన పూ ర్తి చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు.ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రి ఛాంబర్‌లో ఆర్అండ్‌బీ అధికారులతో కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గంలో రూ.134కోట్లతో చేపట్టనున్న రహదారుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతగిరి, పాలకవీడు, చింతలపాలెం మండలాల్లో ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాలకు భవనాలు నిర్మించాలన్నారు. అనంతగిరి-చనుపల్లి వరకు రూ.20కోట్లతో డబుల్‌రోడ్డు, బరాఖత్‌గూడెం-కేసీఆర్‌సి.పురం వరకు రూ.20కోట్లతో డబుల్‌రోడ్డు, మో తె-ఎన్‌హెచ్9 రహదారి వరకు రూ.25కోట్లతో డబుల్‌రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. మ ల్లారెడ్డిగూడెం-రామాపురం వరకు రేవూరు మీదుగా రూ.20కోట్లతో డబుల్‌రోడ్డు, అమరవరం-అలింగాపురం వరకు రూ.23కోట్లతో డబుల్‌రోడ్డు, నేరేడుచర్ల-దూపాడ్ వరకు రూ.26కోట్లతో డబుల్‌రోడ్డు పనులు వేగంగా, నాణ్యతతో పూర్తిచేయాలన్నారు. నాణ్యతలో ఎలాంటి ఇబ్బం దులున్నా అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ సీఈ మోహన్‌నాయక్, రాజేశ్వరరావు, డీఈలు, ఏఈలు, జేఈలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**




**తొలి అక్షరం/వికారాబాద్,జూన్ 23 :** నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం వికారాబాద్‌లోని నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. 70 కంపెనీల్లో 5000 ఉద్యోగాలకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ముందుగా జడ్పీ చైర్ పర్సన్‌సునీతామహేందర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజులరమేష్, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డిలతో కలిసి స్పీకర్‌జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్‌మేళాను ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగ యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా మెగా జాబ్‌మేళాను నిర్వహించడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 30 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఇంకా లక్షా70 వేల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో కడా ఆధ్వర్యంలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా ముమ్మర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన పనులు చేయడంతో పాటు, 5 సంవత్సరాల్లో నిరుద్యోగ సమస్యను తీరుస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌సునీతా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా ఎంతగానో దోదపడుతుందన్నారు.ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ యువత విద్యతో పాటు తమలోని ప్రతిభను కూడా మెరుగుపరచుకోవాలన్నారు. యువత ఉద్యోగాలను పొంది తమ కుటుంబాలకు భరోసాగా ఉండాలన్నారు. అనంతరం జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు స్పీకర్ ప్రసాద్ కుమార్ నియామక పత్రాలను అందజేశారు. మెగా జాబ్ మేళాలో ఉద్యోగుల ఎంపిక ప్రక్రియను నిర్వాహకులను సభాపతి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి, టీజీస్టెప్ మేనేజర్ వేణుగోపాల్‌రావు, జడ్పీ సీఈవో సుధీర్, డీవైఎసవో హనుమంతరావు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజకీయ వారసుడిని ప్రకటించిన మాయావతి

(మొదటి పేజీ తరువాయి)

తొలగించిన నెల రోజుల వ్యవధిలోనే తిరిగి నియమించడం గమనార్హం.ఆదివారం బీఎస్పీ ముఖ్య నేతలు లఖ్‌నవూలో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో పార్టీ ఆఫీస్‌బేరర్లు,నేతలు పాల్గొనగా ఆకాశ్ ఆనంద్‌ను తన రాజకీయ వారసుడిగా,బీఎస్పీ జాతీయ సమన్వయకర్తగా నియమిస్తూ మాయావతి నిర్ణయించారని ఆ పార్టీ సీనియర్ నేత సర్వర్ మాలిక్ మీడియాకు వెల్లడించారు.

## కేంద్ర మంత్రి సంజయ్ ఇల్లు ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ, ఏఐఎస్ ఎఫ్, ఎన్ ఎస్ యూ ఐ, పి. డి ఎస్ యూ, డివై ఎఫ్ ఐ జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో ఆందోళన కు దిగారు. నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని, ఎన్ టి ఎ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థుల పట్ల ఎన్ డి ఎ ప్రభుత్వ వైఖరినీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ నీట్ సమస్య పై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్ కార్యాలయం ముట్టడించారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులు,విద్యార్థి సంఘాల నాయకుల మధ్య వాదోపవాదాలు, తోపులాట లాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు లాఠీ చార్జి చేశారు. పలువురికి స్టూడెంట్స్ నేతలకు సల్ప గాయాలు అయ్యాయి. పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేశారు.పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# కౌశిక్ రెడ్డికి పొన్నం ప్రభాకర్ లీగల్ నోటీసు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 23 :** రామగుండం లోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లో రూ. 100 కోట్ల ఫ్లయ్ యాష్ కుంభకోణం చేశానని తనపై ఆరోపణ చేసినందుకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ బిఆర్ఎస్ ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి సహా టి న్యూస్ ఎండీ సంతోష్ కుమార్, నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుల్ల కృష్ణమూర్తి, తెలంగాణ పబ్లికేషన్ ప్రయివేట్ లిమిటెడ్, తెలంగాణ బ్రాడకాస్టింగ్ ప్రయివేట్ లిమిటెడ్‌లకుపరువునష్టం నోటీసులు పంపారు.రామగుండం ఎన్ టిపిసి నుంచి అక్రమంగా ఫ్లయ్ యాష్ ను రవాణా చేస్తున్నందుకు రోజువారీగా రూ. 50 లక్షల ముడుపులు పొన్నం ప్రభాకర్ కు అందుతున్నాయని హుజురాబాద్ ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి ఆరోపించారు. అంతేకాక ప్రభాకర్ మేనల్లుడు అనూప్ ఆ డబ్బును పొందుతున్నాడని కూడా ఆయన ఆరోపించారు.ఫ్లయ్ యాష్ అనేది 'బూడిద'. పవర్ స్టేషన్లలో బొగ్గును మండించగా వచ్చేది. దానిని కాంక్రీట్, డ్యామ్స్, ఫ్లోయేబుల్ ఫిల్లింగ్స్, గనులు, గుంతలు పూడ్చడానికి ఉపయోగిస్తుంటారు.రామగుండంలోని ఎన్ టిపిసి 2600 మెగావాట్లు ఉత్పత్తి చేసే సూపర్ థర్మల్ స్టేషన్. దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద థర్మల్ కేంద్రం. దేశంలోని సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లలో తొలి ఐఎస్ఓ 14001 సర్టిఫికేట్ పొందిన కేంద్రం.

## సిఎం అంటే కటింగ్ మాస్టరా..?:కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)



నిన్న 200 యూనిట్ల పథకానికి ఆంక్షలు పెట్టి ఆగమాగం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రూ.2 లక్షల రుణమాఫీని కూడా ఎగొట్టేందుకు లక్షలాది మంది రైతులకు ఎగనామం పెడతామంటే కుదరదని అన్నారు. నాట్ల నాడు ఇవ్వాల్సిన రైతుబంధుకు ఇప్పటికీ దిక్కులేదని.. ఓట్ల పండగ ముగిసినా.. ఎకరానికి రూ.7500ల రైతుభరోసాకు అడ్రస్సే లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రచారంలో 'అందరికీ అన్నీ' అన్నారని.. అధికారంలోకి రాగానే 'కొందరికే కొన్ని' అంటూ కోతపెడుతున్నారని ఎద్దేవా చేశారు. రుణమాఫీపై మాట తప్పినా.. మడమ తిప్పినా.. లక్షలాది రైతు కుటుంబాల తరపున ప్రశ్నిస్తాం.. పోరాటం చేస్తాం. జై కిసాన్. జై తెలంగాణ అంటూ కెటిఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ఎంపీ బలరాం నాయక్ ప్రమాణ స్వీకారానికి ఢిల్లీకి బయలుదేరిన "హెచ్ వి ఆర్"



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్23:** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు,మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు ఢిల్లీ బయలుదేరారు. ఆదివారం హైదారాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానశ్రాయం నుండి బయలుదేరిన వెంకటేశ్వర్లు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పొరింక బలరాం నాయక్ నేడు పార్లమెంట్ భవనంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో డిల్లి ప్రయాణం సంతరించుకుంది. హెచ్ వెంకటేశ్వర్లు తొలి అక్షరంతో మాట్లాడుతూ... మానుకోట అభివృధి పథంలో ముందుకు నడిపించుటకు బలరాంనాయక్ గెలుపు మానుకోట అభివృద్ధికి మలుపని, నియోజక వర్గంలో ప్రతి మారుమూల గిరిజన తండా గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రజల కష్టసుఖాలు తెలిసిన వాడిగా గతంలో ఎంపీగా,మంత్రి గా మానుకోట అభివృద్ధికి కృషి చేసిన ఎంపీ బలరాం నాయక్ అందరికీ సుపరిచితులన్నారు. కేంద్రం నుండి తగినన్ని నిధులు తీసుకొచ్చి మానుకోట అభివృద్ధికి కృషి చేయగలడని ఆశాభావను ఈ సందర్భంగా వ్యక్తంచేశారు.

## శారీ ఫంక్షన్‌కు హాజరైన హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్23:** తొర్రూర్ పట్టణంలోని కళ్యాణాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మహా న్యూస్ రిపోర్టర్ శ్రీకాంత్ కూతురు నూతన పుష్పలంకరణ వేడుకకు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగల్లి పల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగానీ సోమయ్య, వెంకన్న,కుమార్,పార్టీ శ్రేణులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ డివిజన్‌కు చెందిన కవులకు ఉత్తమ సాహితీవేత్త అవార్డ్

### - రవీంద్ర భారతిలో సన్మానం

**తొలి అక్షరం/ తొర్రూర్ రూరల్,జూన్23:** పట్టణానికి చెందిన కవులు ఉత్తమ సాహితీ వేత్త అవార్డు గ్రహీత ఇమ్మడి రాంబాబు వర్ధమాన కవి కస్తూరి పులేందర్ లను ఆదివారం హైదరాబాదు రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు తెలుగు కవితా వైభవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలుగు అభివృద్ధి సమితి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరిని తెలుగు అభివృద్ధి సమితి అధ్యక్షుడు మేక రవీంద్ర ప్రధాన కార్యదర్శి దాసోజు పద్మావతి కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ టి. గౌరీ శంకర్ సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలుగు కవితా వైభవం నిర్వాహకులు మేక రవీంద్ర భాషభివృద్ధి కి కవులను ప్రోత్సా హస్తూ సహస్ర కవి సమ్మేళనం అంతర్జాలం లో అనేక కార్యక్రమం లు నిర్వహించారని అందులో కొంత మంది కవులను గుర్తించి ఒక రోజు కవిరాజు -కవిరాణి లను వారు చేసిన సాహిత్య సేవలను వారి రచనలను సాహిత్య ప్రక్రియ లను తోటి సాహితీ ప్రియులకు పరిచయం చేసి ప్రోత్స హించి నిర్వహించడం గొప్ప అనుభూతినిచ్చిందన్నారు. తమకు పూరస్కారం అభినందన పత్రం అందించి ఘనంగా సన్మానం చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ ప్రాంతం లో మరింత సాహిత్య సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ చంద్రమౌళి మూర్తి శ్రీదేవి నాలేశ్వరం శంకర్ కామేశ్వరరావు నరేష్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# డోర్నకల్ లంబాడీ ఐక్యవేదిక ఇన్చార్జిగా ప్రవీణ్ నాయక్

**తొలి అక్షరం/మరిపెడ,జూన్23:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఎలమంచిలి తండ గ్రామపంచాయతీకి చెందిన బానోతు ప్రవీణ్ నాయక్ ను లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు రమేష్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ సంధ్బంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ....లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్,రాష్ట్ర కో-ఆర్డినేటర్ రమేష్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. తన మీద నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు తనను డోర్నకల్ లంబాడి ఐక్యవేదిక ఇన్చార్జిగా నియమించినందుకు వారి నమ్మకాన్ని ఎక్కడ వృథా కాకుండా చూసుకుంటానని అన్నారు. తమ జాతి కోసం జాతి తోడ్పాటు కోసం పనిచేస్తానని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో జాతి ఐక్యతను పెంపొందించే లక్ష్యంగా పనిచేస్తు, లంబాడి ఐక్యవేదిక అనేది రాజకీయ పార్టీలకు అతీతంగా ఏ రాజకీయ పార్టీకి లోబడి పని చేయనని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం అయినా సరే తమ లంబాడి జాతి బిడ్డలకు గ్వార్ బొలి ని రాష్ట్ర భాష గా గుర్తింపు కోసం రాజ్యాంగం లో 8 వ షెడ్యూల్ లో చేర్పించడానికి పాటు పడ్తనన్నారు. సేవాలాల్ మహరాజ్,శీతల,తీజ్ లాంటి గోర్ ధర్మానికి చెందిన పండగల ను రాష్ట్ర జాబితా లో చేర్పించి వాటిని సెలవు దీనాలుగా పరిగణించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోర్ ధర్మ వ్యాప్తి అందులో భాగంగా ప్రతి తండా లో గ్వార్ ధామ్ ల ప్రతిష్టాపన(సేవాలాల్ మహరాజ్,హతిరం మహరాజ్,సాతి యాడి ప్రతి తండా పంచాయతీ కి రెవిన్యూ పంచాయతీ గా గుర్తించలనీ కోరారు. వాటిలో కమ్యూనిటీ హాల్ లను స్థాపించాలనీ కర్ణాటక తరహా లో తండా డెవలప్మెంట్ బోర్డ్ స్థాపన కు కృషి చేయాలని అన్నారు. చెల్లప్ప కమిషన్ సూచన మేరకు మైదాన ప్రాంత ఐటిడిఏ ల ఏర్పాటుకు కృషి చేయడం,టాక్ ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ ను పూర్తి స్థాయి లో పని చేసే విదంగా చొరవ తీసుకోవడం ప్రతి జిల్లా కేంద్రం లో గిరిజన భవన్ స్థాపించి గిరిజన స్టీడీ సర్కిల్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. ప్రతి నియోజక వర్గం లో గిరిజన భవన్ స్థాపించి ప్రత్యేక యస్టి కమిషన్ స్థాపించాలనీ పై డిమాండ్లను నెరవేర్చేలని ప్రవీణ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# బాల వికాస ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతువుల ఆదరణ దినోత్సవం

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్23:** నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం బాలవికాస ఆధ్వర్యంలో ర్యాలీ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. దంతాలపల్లి సెంటర్ మేనేజర్ సుకన్య మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జూన్ 23వ తేదీ ప్రపంచం మొత్తంలో అత్యధికంగా నిర్లక్ష్యం చేయబడిన అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న ఒక వర్గ ప్రజలపై దృష్టి సారిస్తుందన్నారు. వారే వితంతు స్త్రీలు ఈరోజును అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం గా యుఎన్ఓ 2010 లో గుర్తించిందన్నారు. అప్పటినుండి వితంతువుల హక్కుల పరిరక్షణకు వారికి తగిన గుర్తింపు ఆర్థిక మద్దతు,సమాన గౌరవం అవకాశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక అంశం తీసుకుని దానిపై చర్చించి చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సంవత్సరం లింగ వివక్ష సమానత్వ సాధనను వేగవంతం చేయడం ప్రపంచవ్యాప్తంగా మహిళలకు సాధికారత కల్పించే దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ దీర్ఘకాలంగా వితంతువులు ఎదుర్కొంటున్న సమస్యలు అణచివేత ఎవరికి కనిపించకుండా చీకటిలోనే మగ్గుతున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా 258 మిలియన్ల వితంతువులు ఉన్నట్లు అంచనా ప్రపంచ జనాభాలో వితంతువులు ఏడు శాతం ఉన్నారు వీరు సమాజంలో ఒకవైపు అనేక రకాలుగా అణచివేతను భరిస్తూనే మరొకవైపు కార్మికులుగా సంరక్షకులుగా కమ్యూనిటీకి మూల స్తంభాలుగా సేవ చేస్తూనే ఉన్నారు వారి సేవను భాగస్వామ్యాన్ని మనం గుర్తించక పోవడం అనైతికం మాత్రమే కాదు మానవాళికి నష్టం కూడా వాళ్లకి హక్కులు గౌరవం అవసరమే కానీ మన సమాజం మాత్రం వారిపై నిర్బంధాలు విధిస్తుంది ఇది మనం మార్చుకోవాలి చరిత్రలోకి వెళ్తే ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి వారు వితంతువులు గానే యుద్ధాలలో పాల్గొన్నారు శ్రీమతి ఇందిరా గాంధీ వితంతువురాలి గానే మన దేశాన్ని 20 సంవత్సరముల పాటు విజయవంతంగా పరిపాలించారు ప్రస్తుత సమాజంలో కూడా అనేకమంది వితంతువులు రాజకీయ సామాజిక సేవా రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నారు కాబట్టి మనమందరం కలిసి మార్పు కొరకు చర్యలు తీసుకుంటే వితంతువులకు గౌరవప్రదమైన స్థానం లభిస్తుంది వితంతువులతో సాధికారత కల్పించడం వలన సమ సమాజంలో ఒక అడుగు ముందుకేసిన వారం అవుతాము వితంతువులకు చేసే ప్రతి సహాయం ప్రోత్సాహం వారి జీవితాల్లో ఒక విప్లవాత్మక మార్పును తెస్తుంది కనుక వ్యక్తిగతంగా వితంతువుల యొక్క స్థితిగతులను అర్థం చేసుకొని వారిని మనం ప్రోత్సహించాలి భర్త ఉన్నా లేకున్నా మహిళలందరికీ సమాన హక్కులు ఉన్నాయన్న సందేశాన్ని ప్రతి ఒక్కరికి చాటి చెబుతూ వితంతు వివక్షతను రూపుమాపుదాం వారి సమగ్రాభివృద్ధికి తోడ్పడుదాం ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు స్వర్ణలత, సరూప రాణి,యాక లక్ష్మి,విలేజ్ మహిళలు నాగలక్ష్మి, సంధ్యారాణి,మంజుల,భాగ్యలక్ష్మి,జ్యోతి,దాసు, కళావతి,రాణి,జానకి,సిబ్ర సతీష్,మంచాల శ్రీశైలం, పాతూరి మధు రెడ్డి,గ్రామ ప్రజలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌తోనే రైతులకు మేలు

### - పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రవీందర్ రెడ్డి

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్23:** రైతులకు ఏక కాలంలో 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గానికి తొర్రూర్ పట్టణ కేంద్రం లో గాంధీ సెంటర్ వద్ద ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమను ఉద్దేశించి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీతోనే రైతులకు మేలు జరుగుతుందని రాష్ట్ర చరిత్రలోనే రైతులకు రెండు లక్షల రుణం మాఫీ ఎన్నికల లో ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ని ప్రజలు ఆశీర్వది స్తున్నారని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సి పల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జనుగు సురేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,పెదగాని సోమయ్య,లింగాల వెంకట నారాయణ, కాదండి అచ్చిరెడ్డి,మెరుగు మల్లేష్,మహంకాళి సాయి,మల్లు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ చల్లగా చూడు తల్లి

### - ఏడుపాయలలో జనమే జనం



**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్23:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మంజీరా నదిలోని పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం,కుంకుమార్చనలు,తలనీలాలు ,బోనా లు, సమర్పించి మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా దేవదయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్ రెడ్డి, ఏడుపాయల చైర్మన్ సతెల్లి బలగౌడ్, రవి వీర్ కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్‌లు ఏర్పాటు చేశారు, వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురలీధర్, రాజశేఖర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పాపన్నపేట ఎస్సై నరేష్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

# ఏడు పాయల్లో నీటిలో మునిగి భక్తుడి మృతి



**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్23:** దుర్గమ్మ దర్శనం కోసం ఏడు పాయలకు వచ్చిన ఓ భక్తుడు స్నానం చేసేందుకు ఘన పురం ప్రాజెక్టు లోకి వెళ్ళి నీటిలో మునిగి చనిపోయిన సంఘటన ఆదివారం చోటు చేసు కుంది. పాపన్న పేట ఏ ఎస్ ఐ సంగన్న కథనం మేరకు హైదరాబాద్ లోని బాలానగర్ కు చెందిన ఫిరోజ్ (21) మరో 12 మంది స్నేహితులతో కలసి ఏడు పాయలకు వచ్చారు. అందరు కలసి డ్యామ్ వద్దకు స్నానం చేస్తుండగా ఫిరోజ్ ప్రమాద వశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు. పాపన్న పేట పోలిసులు కేసు నమోదు చేసు కొని శవాన్ని న పోస్ట్ మార్టం నిమిత్తం మెదక్ ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

# గౌడ సంఘ సభ్యుని కుటుంబ సంక్షేమమే మా ధ్యేయం

**- మాజీ ఎంపీటీసీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత - అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్23:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ దీకొండ ఐలయ్య ఈ నెల 15 వ తేదీన అనారోగ్యం తో మృతి చెందారు.వారి కుమారులు ప్రభాకర్,సతీష్ ,కుమార్తె శ్రీలత లను గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం సభ్యులు పరామర్శించి ఐలయ్య చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటికంటి మధు మాట్లాడుతూ..దీకొండ ఐలయ్య ఎంతో మంది పేద కుటుంబాలకు సహాయం చేసి ,తన రాజకీయ జీవితాన్ని మచ్చ లేని జీవితంగా మల్చుకున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా సంఘం సభ్యుల కుటుంబం లో అకాల మరణం, శుభ కార్యక్రమాలు జరిగితే సంఘం తరుపున కొంత ఆర్థిక సహాయం చేయలనే నిర్ణయం మేరకు సంఘ సభ్యులు ప్రభాకర్,సతీష్ లకు సంఘం తరుపున ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్ ,ప్రధాన కార్యదర్శి గండి అశోక్,కోశాధికారి వేముల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గందు అజయ్,గడ్డం శ్రీకాంత్,సంయుక్త కార్యదర్శులు కూటికంటి కిరణ్, కార్యవర్గ సభ్యులు వేముల వీరేష్, బుర్ర మధు,కూటికంటి ప్రవీణ్,కూటికంటి శ్రీనివాస్,కూటికంటి కిరణ్,దీకొండ నరేందర్ లు పాల్గొన్నారు.

---

## తుళ్ల మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్23:** ఇనుగుర్తి మండలం చిన్నా నాగారం గ్రామ పంచాయతీ సిబ్బంది తుళ్ల మల్లయ్య ఇటివల మరణించగా ఇంటికి వెల్లి కుటుంబానికి పర్మాసించి వారి చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లర్పించిన మాజీ శాసన సభ్యులుబానోత్ శంకర్ నాయక్ వరి వెంట ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ మేక పోతుల శ్రీనివాస్ రెడ్డి గఎంపీపీ ఎర్రబెల్లి మాదవి,మండల పార్టీ అధ్యక్షులు పారుపార్టి వెంకట్ రెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్ కోమరయ్య కుమార్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు సుధాకర్ సుమన్ వెంకన్న బాలాజీ నాయక్ యాకుబ్ భద్రయ్య లక్షణ్ నాయక్ దర్గయ్య రామస్వామి వెంకన్న,ప్రగతి వెంకన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

**- సీఎం,డిప్యూటీ సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**



**తొలి అక్షరం/ నర్సింహులపేట,జూన్23:** రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బొబ్బ సోమి రెడ్డి అన్నారు. ఆదివారం నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజ్ గ్రామంలో రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, రైతుల కోసం పాటుపడే వ్యక్తి అన్నారు. ఆగస్టు 15 నుంచి పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయడానికి మంత్రి మండలి నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణమాఫీ చేయకపోవడమే కాకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఖజానా ఖాళీ చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అనిల్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండలంలోని రామన్నగూడెం. కొమ్ములవంచ. జయపురం. బొజ్జన్న పేట. కౌసల్యదేవపల్లి. పడమటి గూడెం. వంతడపల. తోపాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి మహబూబ్ ఖాన్. మల్లయ్య. రామకృష్ణ. తో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మొక్కలు నాటిన మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్23:** విజయ్ మండల అధ్యక్షులు కరుణాకర్ డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా వారికి నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ నర్సింహుల పేట మండల అధ్యక్షులు చిలువేరు కర్ణాకర్ అనంతరం వారు మాట్లాడుతూ..దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు, ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ ఛలేంగే అని నినదించి సమున్నత, సమైక్య భారత్ కోసం పోరాటం చేసిన మహెూన్నత దేశభక్తుడు అని కొనియాడారు.డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ. ఆ మహనీయుడికి బలిదాన్ దివాస్ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన అనంతరం దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా వారి ఇంటి ఆవరణలో అమ్మతో కలిసి ఒక మొక్కను నాటడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్23:** క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలుపై నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటుపడుతున్నాడని పడమటి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య అన్నారు. ఆదివారం



డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటనికి గ్రామములో రైతులతో కలిసి పాలబిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. తెలంగాణ ఇస్తానన్న హామీని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్లో.. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. వారి మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమని అయినప్పటికీ ప్రత్యేకంగా సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఆగస్టు 15 నుంచి పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో 13వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేసిన ఘనతను గుర్తు చేశారు.పదేళ్లలో కేసీఆర్ చేసిన రుణమాఫీ కేవలం రూ.28 వేల కోట్లు అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే తాము రుణమాఫీ చేశామన్నారు. పారదర్శకంగా రైతుబంధు పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతు భరోసా కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇస్తామన్నారు. ప్రధానంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో పోడు భూములను సాగు చేసుకుంటున్నా రైతులందరికీ త్వరలోనే పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకచరి నాగరాజు మైపాల్ సోమి రెడ్డి వెంకన్న ప్రతాప్ యకాన్నా ఉపేందర్ నాగన్న మైపాష అనిల్ సతీష్ విజాయిపల్ ఆవుల మధు మంచాల కొమురయ్య రామన్న ప్రభాకర్ సైదుల్ నవీన్ అశోక్ సందీప్ మధు యకన్న సురేందర్ మురళి సింహాద్రి శ్రీనివాస్ రెడ్డి అశోక్ వెంకన్న కృష్ణయ్య జక్కుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండల కేంద్రంలో రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం రైతులందరికీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జినకల రమేష్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ పై రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ మండల ప్రజలు రుణపడి ఉంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ. దోమల యాదగిరి. కాశ యాకయ్య. రేఖ అనిల్. అనిల్. తోట సురేష్. అల్వాల శ్రీనివాస్. ఏరా నాగి రమేష్. తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి షాన్ సినిమాను ప్రారంభించిన మంగళ పెళ్లి హుస్సేన్,సినీ హీరో కుమార్ యాదవ్

**- కుమార్ యాదవ్‌ని సన్మానం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్23:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని అశ్విని థియేటర్లో ఆదివారం షాన్ మూవీ రిలీజ్ కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో కుమార్ యాదవ్ దర్శకత్వం నిర్మాతలో జరిగిన మూవీని ప్రారంభించుటకు నేషనల్ హ్యూమన్



రైట్స్ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేకు కట్ చేసి సినిమాను ప్రారంభించి వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. వారితో టీం సభ్యులతో సినిమాను చూడడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేట బిట్స్ కాలేజీ, గుంజేడు ముసలమ్మ భీముని పాదం లక్నవరం అకాల చెరువు వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో సినిమా తీయడము మన వరంగల్ జిల్లాకే గర్వకారణం అని అన్నారు. ఇలాంటి సినిమాలు మరెన్నో తీయాలని ఉన్నంత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.తొలి అక్షరం దినపత్రిక రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ,రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్,మహబూబాబాద్ జిల్లా గాదె కృష్ణ,గార వీరస్వామిలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పెంచిన తర్వాత గ్రూప్ 2 పరీక్షలు నిర్వ హించాలి

**తొలి అక్షరం/పాపన్న పేట,జూన్23:** ఉద్యోగాలు పెంచిన తర్వాత టీ ఎస్ పి ఎస్ సి పరీక్షలు నిర్వహించాలని కోరుతూ సీ ఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాసినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేబినెట్ మీటింగ్ లో గ్రూప్ 1కు అభ్యర్థులను 1:100 నిష్పత్తి లు పిలుస్తామని అన్న మాటను నిల బెట్టు కోవాలన్నారు. గ్రూప్ 2,3 స్థాయిలో ఉద్యోగాలు పెంచాలని కోరారు. ఒక్కో పరీక్ష కు సమయం ఉండేలా చర్య లు తీసు కోవాలని కోరారు.నిరుద్యోగులకు న్యాయం చేయడం లేదని, వారి జీవితాలతో ఆడు కుంటున్నారని విమర్శించారు.


## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... దుక్కిటేద్దు మృతి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్23:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ రైతు దూకిటేద్దు మృతి చెందింది. తిరుమలాయపాలెం మండలం ఏనే కుంట తండా (రేకుల తండా ) గ్రామానికి చెందిన బానోత్ లీల చెందిన ఎడ్లు మేత మేస్తుండగా విద్యుత్తు తీగలు తగిలి సుమారు 80 వేల రూ.విలువ గల ఎద్దు మరణించడం జరిగిందని బాధితురాలు తెలిపారు. వ్యవసాయానికి జీవనాధారమైన ఎద్దు మా కుటుంబ సభ్యులలో ఒకరిగా చూసుకునే మూగజివి మరణించిడం తో కుటుంబములో సభ్యున్ని కొల్పాయమని బాధితులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక సహయం అందించాలని బాధిత రైతు అన్నారు.

## మరువలేని నాయకుడు ఎంపిటిసి లక్ష్మణ్ నాయక్

**- లక్ష్మణ్ విగ్రహం ఆవిష్కరించిన శంకర్ నాయక్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్23:** ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎంపీటీసీ గుగులోతు లక్ష్మణ్ విగ్రహాన్ని చిన్ననాగరంలోని లక్ష్మణ్ వ్యవసాయ భూమి ఎర్రబెల్లి గూడెం రహదారి పక్కన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలలో ప్రజాసేవలో లక్ష్మణ్ సేవలు మరువలేనివని అన్నారు. చిన్ననాగారంలో ఎంపీటీసీగా వరుసగా రెండు టర్ములు గెలుపొందడం ఆయన మంచితనానికి నిదర్శనం అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాసరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పరిపాటి వెంకటరెడ్డి, బైరు పటేల్ కొమురయ్య గౌడ్,బండారి శ్రీనివాస్ రెడ్డి,మద్దెల కరుణాకర్,సుధాకర్ గౌడ్, విజయ్ యాదవ్ బైరు భద్రయ్య గౌడ్,బైరు హరి ప్రసాద్ గౌడ్,చెడుపాక యాకూబ్,చెడుపాక ప్రగతి వెంకన్న, భూక్య బాలాజీ, లచ్చునాయక్, మాదరి ప్రశాంత్, బానోతు రవి కుటుంబ సభ్యులు నీలాబాయి, ఇంద్ర ప్రియదర్శిని,నితిన్ కుమార్ నితిన్,పూల్ సింగ్, జానీ,రవి బంధువులు పాల్గొన్నారు.



## బెల్లీ లలితక్క మరోజు వీరన్నల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలి



**తొలి అక్షరం/ నర్సింహులపేట, జూన్23:** తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులుదీరిన తెలంగాణ గానకోకిలా బెల్లీ లలితక్క,కులవర్గ జమిలీ పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్నల వికగ్రహాలను ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని పెద్దనాగరం యాదవ సంఘం అధ్యక్షుడు గాడుదుల ఉపేందర్ యాదవ్ డిమాండ్ చేశారు.ఆనాడు తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేయలని చంద్రబాబు కుట్రలకు లలితక్క,వీరన్నలు బలైనట్లు,తెలంగాణ తల్లికి జరుగుతున్న అన్యాయంపై గళమెత్తిన లాలితక్కను నాయిమ్ అతికిరతకంగా చంపడన్నారు.వారి త్యాగాలకు ప్రతీకగా సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు ఇద్దరు అమరుల పేర్లు పెట్టి వారి ఆత్మకు శాంతి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం

**- ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్23:**రైతలకు 2లక్షలు రుణమాఫీ ఏకకాలంలో చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్ అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమమార్క ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాలను 6 విడుతలుగా చేసారని, కేసిఆర్ కేవలం 11, 930 కోట్ల మాత్రమే చేసారు.పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసింది.రునమాఫిపై మంత్రివర్గ సమావేశం ఈ నిర్ణయం తీసుకోవడం చాల సంతోషకరమని అన్నారు. రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు మాజీ మంత్రి హరీష్ రావు సిద్ధంగా ఉండాలని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్23:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి లో 33/11. కేవి విద్యుత్ ఉప కేంద్రాం పరిధిలో 11 కేవి లైన్ పై చెట్లను నరికివేత లో భాగంగా నేడు బాదేపల్లి లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వి, శ్రీనివాసులు , అసిస్టెంట్ ఇంజనీర్ కిరణ్ కుమార్ తెలిపారు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిగ్నల్ గడ్డ11 కేవీ ఫీడర్ లోని పాత బజార్, పద్మావతి కాలనీ,క్లబ్ రోడ్డు,ఎల్ఐసి రోడ్డు రెవెన్యూ కార్యాలయాలం బూరెడ్డి పల్లి రోడ్డు అబ్దుల్ కలాం ఆజాద్ కాలనీ మటన్ మార్కెట్ ఏరియా విద్య నగర్ అయోధ్య నగర్ అదే విధంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిగ్నల్ గడ్డ నేతాజీ రోడ్డు కల్వకుర్తి రోడ్డు గౌరీ శంకర్ కాలనీ దేవి టాకీస్ రోడ్డు సరస్వతి కాలనీ వేంకటేశ్వర కాలనీ మొదలైన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాలయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

## బాసరలో గోదావరికి నిత్యహారతి

**తొలి అక్షరం/నిర్మల్,23జూన్ :**కాశీ పుణ్యక్షేత్రంలో నిరంత రాయంగా జరుగుతున్న గంగా హారతి మాదిరిగా గోదావరి పరివాహక ప్రాంతంలో వెలసిన బాసర పుణ్యక్షేత్రంలో నిత్య గంగా గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ వేద భారతీ పీఠం పండితుడు, అధ్యాపకుడు గురుచరణ్ తెలిపారు.వేద విద్యానంద గిరి స్వామి బాసరలో వేద భారతీ పీఠం అభివృద్ధి ట్రస్టును ఏర్పాటు చేసి వేద పాఠశాల, గోశాల,నిత్య గంగా గోదావరి హారతి నిర్వహిస్తున్నారని అన్నారు.ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వేదాల విశిష్టతను వివరిస్తూ వేద విద్యానంద గిరి స్వామి రచించిన ఇంటింటా వేదం పుస్తకాన్ని ఆవిష్కరించారు. మాట్లాడుతూ లోక కల్యాణం కోసం వేద పీఠాన్ని ప్రారంభించి హైందవ ధర్మ పరిరక్షణకు వేద విద్యానంద గిరి స్వామి ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం వేద పాఠశాలలో 80 మంది విద్యార్థులు వేదాలను అభ్యసిస్తున్నా రని, ప్రభుత్వం సహాయం చేస్తే మరింత అభివృద్ధి చేసి విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సమావేశంలో ట్రస్ట్ వలంటీర్లు మల్లేష్ రెడ్డి,సురేష్, విజయ్,పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్లు పెంచకపోతే 25న ఛలో హైదరాబాద్: అందె రాంబాబు



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్23:** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పించన్లు పెంచుతామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని వి హెచ్ పి ఏస్ జాతీయ కోర్ కమిటి కో చైర్మన్ అందె రాంబాబు డిమాండ్ చేశారు, జడ్చర్ల పట్టణ పరిధిలోని అంబెడ్కర్ భవన్ లో మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్ వనపర్తి నారాయణ పెట్ ఉమ్మడి జిల్లాల వికలాంగుల హక్కుల సదస్సు ను జిల్లా విహెచ్ పిఎస్ అధ్యక్షుడు సుంకసారి చేన్నకేవులు అధ్యక్షతన నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విహెచ్ పి ఎస్ జాతీయ కోర్ కమిటి కో చైర్మన్ అందె రాంబాబు, విహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య ముఖ్య అథితులుగా పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 4వేల నుండి 6వేలు వృద్దులకు వితంతువులకు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు బీడి కార్మికులకు 2వేల నుండి 4వేల పించన్లు పెంచుతామని హామీ ఇచ్చి నేటికీ ప్రభుత్వం ఏర్పడి 6నెలలు గడుస్తున్న ఇప్పటికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని విహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు అందె రాంబాబు కాళ్ళ జంగయ్య అన్నారు.తక్షణమే పించన్లు పెంపు పై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు,అదే విధంగా తెలంగాణలో మహిళలకు ఏవిధంగా ఆర్టీసిలో ఉచితంగా ప్రయాణం చేసే విధంగా చేశారో దివ్యాంగులకు కూడ ఉచితంగా ప్రయాణించే విధంగా కృషి చేయాలని విహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు అందె రాంబాబు కాళ్ళ జంగయ్య కోరారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్ పిహెచ్ డి వయస్సు మరియు నెట్ నుంచి వికలాంగుల అందరికీ మినహాయింపు ఇవ్వాలని శారీరక వికలాంగుల రోస్టర్ 56 ని 10 లోపు మార్చాలని ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే అన్ని ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని విహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు అందె రాంబాబు కాళ్ళ జంగయ్య డిమాండ్ చేశారు ఇట్టి సమస్యల పరిష్కారం కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఛలో హైద్రాబాద్ కార్యక్రమము ఈ నెల 25 నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కోసం సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వికలాంగులు తరలి రావాలని పిలుపునిచ్చారు,విహెచ్ పిఎస్ గ్రామ కమిటిలు, మండల కమిటిలు,జిల్లా కమిటిలు, పునర్ నిర్మాణం చేసుకోవాల న్నారు. రాష్ట్ర నాయకులు చిట్టి రాజు రాష్ట్ర కో కన్వీనర్ నరేందర్ రాష్ట్ర నాయకులు బిచ్చ నాయక్ ఏ శ్రీనివాసరావు విజయభాస్కర్ రెడ్డి జైపాల్ రెడ్డి మహిళా నాయకురాలు పద్మ నాగేశ్వరి నాగేశ్వరి స్వాతి ప్రభాకర్ శెట్టి ప్రభాకర్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# మాటిస్తే.. నెరవేరుస్తాం..

**- ఒకే విడతలో రైతు రుణమాఫీ చారిత్రాత్మకం... - రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రేవంత్ అన్న తపన.. - రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయానికి ధన్యవాదాలు.. - ముఖ్యమంత్రి, మంత్రివర్గ చిత్రపటానికి పాలాభిషేకం.. - కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం: నీలం మధు..**







**తొలి అక్షరం/పటాన్చెరు, జూన్ 23 :** జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోమాటిస్తే కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని, ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ ,ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజ నరసింహ చిత్రపటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణలో ముఖ్యమైన జల ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రతి పంటకు నీరందించాలని, ప్రతి చేనును తడపాలని రైతులను ఆర్థికంగా స్థితిమంతులను చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తూ నూతన ప్రాజెక్టులకు సైతం శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. వ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. రైతులకు అండగా నిలబడుతూ ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ కొండా సురేఖ, రాష్ట్ర క్యాబినెట్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒక రైతు బిడ్డగా తాను సైతం రైతన్నల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,ఎంపీ మాణిక్యరావు, ప్రతాప్ రెడ్డి,నారాబోయిన శ్రీనివాస్,సుంకరబోయిన మహేష్,మల్లేష్, సత్యా నారాయణ, వెంకటేష్, శ్రీశైలం, అశోక్, శేఖర్, రైతులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**- నేరెళ్ల జోసెఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి**




**తొలి అక్షరం/జయశంకర్ జిల్లా, జూన్ 23:** భూపాలపల్లి పట్టణంలోని స్థానిక భగత్ సింగ్ భవన్ పార్టీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రాష్ట్రస్థాయి రాజకీయ విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ 25 26 27వ తేదీన కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రాష్ట్ర కమిటీ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ యొక్క శిక్షణ తరగతులకు యూనివర్సిటీ ప్రొఫెసర్లు రావడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలపైన భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయని తెలిపారు.మోడీ తీసుక వచ్చినటువంటి నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. నీట్ పరీక్ష పత్రాలు లీకేజ్ చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించి మళ్లీ పరీక్ష నిర్వహించాలని కోరారు.విద్యార్థులు సైదాంతికంగా, రాజకీయంగా ముందుకు పోవాలనే లక్ష్యంతో యొక్క మూడు రోజులపాటు శిక్షణ తరగతులు కరీంనగర్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున విద్యార్థులు పెద్ద ఎత్తులో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర శిక్షణ తరగతులకు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కాసర బోయిన ఓంకార్, ఇందారపు అరవింద్, గోలి లావణ్య, గడ్డం స్వరూప, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీరు లోయలో రవితేజ



మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ "మిస్టర్ బచ్చన్". ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం సుందరమైన కాశ్మీరు లోయలో జరుగుతోంది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని ముగింపు దశకు చేరుకుంది.తాజా షెడ్యూల్‌లో రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ పై బ్యూటీఫుల్ మెలోడీ డ్యూయెట్ ని షూట్ చేస్తున్నారు. ఈ పాటకు స్టార్ కొరియోగ్రఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నాడు. కాశ్మీర్‌లోని అద్భుతమైన లోకేషన్ లో ఈ పాట చిత్రీకరణ 4 రోజులుగా నడుస్తోంది. ఈ సాంగ్ షూట్ చివరి రోజు.90 శాతం చిత్రీకరణ పూర్తి కావడంతో, మిగిలిన భాగాన్ని చిత్రీకరించే దిశగా టీమ్ శరవేగంగా పని చేస్తోంది. రవితేజ, హరీష్ శంకర్, అద్భుతమైన ప్రొడక్షన్ టీం సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో వస్తున్న "మిస్టర్ బచ్చన్" కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.ఈ సినిమా నుంచి ఇప్పటికే షో రీల్ రిలీజ్ చేశారు. సినిమా ఆద్యంతం యాక్షన్ ఎలిమెంట్స్ ఉంటాయని, షోరీల్ తో స్పష్టమైంది. బాలీవుడ్ హిట్ సినిమాకు రీమేక్ గా వస్తున్న మిస్టర్ బచ్చన్ కు మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు.



# గులాబీ డ్రెస్‌లో మెరిసిన వైట్ డైమాండ్..

చేసింది ఒక్క నే కానీ కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారింది ముద్దుగుమ్మ మిథిలా పాల్కర్. పాల్కర్ 2014లో మరాఠీ భాషా షార్ట్ ఫిలిం మజా హనీమూన్‌లో తొలిసారిగా నటించింది.మిథిలా పాల్కర్ ఒక భారతీయ నటి, ఆమె tv సిరీస్ గర్ల్ ఇన్ ది సిటీ మరియు నెట్‌ఫ్లిక్స్ యొక్క లిటిల్ థింగ్స్‌లో తన పాత్రలకు ప్రసిద్ధి చెందింది. అలాగే ఈ బ్యూటీ హిందీ తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది.చేసింది ఒక్క నే కానీ కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారింది ముద్దుగుమ్మ మిథిలా పాల్కర్. పాల్కర్ 2014లో మరాఠీ భాషా షార్ట్ ఫిలిం మజా హనీమూన్‌లో తొలిసారిగా నటించింది.



# సమంతపై మరో ప్రచారం

లాంగ్ గ్యాప్ తర్వాత హీరోయిన్ సమంత మళ్లీ సినిమాలపై ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. తన సొంత బ్యానర్ పై ఆమె సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే.అటు మలయాళంలో గౌతమ్ మీనన్ దర్శకత్వంలో మమ్ముట్టి హీరోగా ఓ సినిమా చేయబోతోంది.ఇవన్నీ త్వరలోనే సెట్స్ పైకి రాబోతున్నాయి. అంతలోనే సమంతపై మరో గాసిప్ పుట్టుకొచ్చింది. షారూక్ ఖాన్ సినిమాలో సమంత నటించబోతున్నట్టు వార్తలొస్తున్నాయి. రాజ్ కుమార్ హిరాణి దర్శకత్వంలో త్వరలోనే ఓ సినిమా చేయబోతున్నాడు షారూక్. ఇందులో అతడి సరసన సమంత హీరోయిన్ గా నటించబోతోందంట.యాక్షన్, అడ్వెంచర్, పేట్రియాటిక్ అంశాలతో రాబోతున్న ఈ సినిమాలో సమంత పాత్ర చాలా కీలకం అంటున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు. ఇంతకుముందు షారూక్-హిరాణి దర్శకత్వంలో డంకీ వచ్చిన సంగతి తెలిసిందే.ాలీవుడ్ లో కూడా సమంతకు మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. ఆమె నటించిన ఫ్యామిలీమేన్ సీజన్-2కు హిందీ బెల్ట్ లో మంచి క్రేజ్ వచ్చింది. దీనికితోడు పుష్ప సినిమాలో సమంత చేసిన ఐటెంసాంగ్ ఉత్తరాదిని ఊపేసింది.



# అబ్బా ఏం ఉంది.. ఇంత అందం.. క్యూట్ నెస్ ఉన్న ఎందుకు అవకాశాల్లేవు.?

మడోన్నా సెబాస్టియన్.. ఈ పేరు టాలీవుడ్ లో పెద్దగా తెలియకపోవచ్చు.. కానీ ఆ కటౌట్ చూస్తే మాత్రం ఈమేనా అంటారు. మలయాళం ప్రేమమ్ తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ వయ్యారిభామ..ఒక్కొక్క మెట్టు కష్టపడుతూ ఎక్కింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. ఆ పాత్రకు తగట్టు తనను తాను మార్చుకుంటూ అవకాశాలు పొందింది.మడోన్నా సెబాస్టియన్.. ఈ పేరు టాలీవుడ్ లో పెద్దగా తెలియకపోవచ్చు.. కానీ ఆ కటౌట్ చూస్తే మాత్రం ఈమేనా అంటారు. మలయాళం ప్రేమమ్ తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ వయ్యారిభామ..

# బుల్లితెరపై ఆయనతో పోటీపడి బట్టలప్పిన అనసూయ.. నెటిజన్ల పై నోరుపరేసుకొన్న రంగమ్మత్త..

అప్పటికే పలు సినిమాలు చేసినప్పటికీ బుల్లితెరపై వచ్చాక మంచి బ్రేక్ – అందుకుంది మళ్ళీ బిగ్ స్క్రీన్ పై బిజీగా మారిన నటి ఎవరైనా ఉన్నారు – అంటే అది గ్లామరస్ యాంకర్ అనసూయ భరద్వాజ్ అని చెప్పొచ్చు.– కాగా అనసూయ జబర్దస్త్ షో ద్వారా మంచి ఆదరణ అందుకుని – సినిమా అవకాశాలు దక్కిచుకుంది.మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో "రంగస్థలం" సినిమాలో రంగమ్మత్త అనే గుర్తుండిపోయే పాత్ర చేసి సాలిడ్ బ్రేక్ ని అందుకుంది కానీ ఆఫ్ లైన్ లో మాత్రం ఆమె మంచి ఆదరణ అందుకోలేకపోయింది అని చెప్పాలి. మెయిన్ గా అనసూయ సోషల్ మీడియాలోకి వచ్చిన ప్రతిసారి ఏదొక కాంట్రవర్సీ వస్తుందని చెప్పడంలో సందేహమే లేదు.ఇష్యూ ఏదోక్క దానితో అనసూయ తన ట్విట్టర్ లో రచ్చ చేసి వెళ్ళిపోతుంది. సడెన్ గా మళ్ళీ బ్రేక్ తీసుకొని వచ్చి మళ్ళీ హైలైట్ అవుతుంది. దీనితో సోషల్ మీడియాలో మాత్రం అనసూయ అటెన్షన్ ని, కాంట్రవర్సీలుకి మాత్రమే కేరాఫ్ అన్నట్టుగా మారిపోయింది. కాగా అనసూయ తాను ఏం చేసినా అదే కరెక్ట్ ధనాన్ని అవతల వాళ్ళు అర్ధం చేస్కోట్లేదు అని నింద వాళ్ళ మీద వేసి తాను మాత్రమే పర్ఫెక్ట్ అనుకున్నట్టు ప్రూవ్ చేసే ప్రయత్నం చేస్తుంది అని నెటిజన్ అంటుంటారు.ఇప్పుడు సరిగ్గా ఇదే జరిగింది. ఆమె పై ఓ రీసెంట్ ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఓ బుల్లితెర షోకి హాజరైన అనసూయ, ఇంకా శేఖర్ మాస్టర్ లు తమ బట్టలు తీస్తున్నట్టుగా ఒక క్రింజ్ ప్రోమో బయటకి వచ్చింది. ఇది చూసేందుకు నిజంగానే ఇబ్బందికరంగా ఉంది. స్మాల్ స్క్రీన్ అంటే ఫ్యామిలీ అంతా కూర్చుని చూసేది. అలాంటి సమయంలో ఎబ్బెట్టుగా అనిపించే ఇలాంటి సన్నివేశాలు వస్తే ఎలా ఉంటుంది.దీనినే ఓ నెటిజన్ సోషల్ మీడియాలో అడగగా దానికి కూడా ఆమె తననే సమర్థించుకుంటుంది. "క్షమించాలి.. ఎందుకు మీకు ఆరోగ్యం బాగోలేదా? వాంతులు చేసుకున్నట్టు ఎమోజిస్ పెట్టారు, మీ బుర్ర పాడైనట్టు ఉంది" అన్న తరహాలో వెటకారంగా రిప్లై ఇచ్చింది. దీనితో ఈమె రిప్లై కూడా వైరల్ గా మారింది.ఆమె చేసిందే అక్కడ క్రింజ్ అయితే దానిని కూడా సమర్థించుకోవడంతో నెటిజన్స్ మరింత ఫైర్ అవుతున్నారు. ఇలా చాలా కాలం తర్వాత వచ్చి మళ్ళీ అనసూయ సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యింది. కాగా ఇపుడు ఈమె భారీ చిత్రం అల్లు అర్జున్, సుకుమార్ ల కాంబినేషన్ లో చేస్తున్న పుష్ప 2 ది రూల్ సహా మరిన్ని ఇతర సినిమాలు చేస్తుంది. కాగా పుష్ప 2 ఈ ఏడాది డిసెంబర్ 6న రిలీజ్ కాబోతుంది.






# కంగారు పడకండి.. గురూ సినిమా బ్యూటీనే..

వెంకటేష్ నటించిన గురు తో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది అందాల ముద్దుగుమ్మ రితికా సింగ్. మాస్ పిల్లగా గురు లో అలరించిన ఈ చిన్నది.ఆతర్వాత తెలుగులో పెద్దగా లు చేయలేదు. మలయాళంలో లు చేస్తూ అలరిస్తుంది ఈ చిన్నది. అయితే హీరోయిన్ గా సాలిడ్ హిట్ మాత్రం అందుకోలేకపోయింది. తాజాగా స్పెషల్ సాంగ్ లోకూడా అలరించింది.

# బుల్లితెరపై ఆయనతో పోటీపడి బట్టలప్పిన అనసూయ.. నెటిజన్ల పై నోరుపరేసుకొన్న రంగమ్మత్త..



అప్పటికే పలు సినిమాలు చేసినప్పటికీ బుల్లితెరపై వచ్చాక మంచి బ్రేక్ అందుకుంది మళ్ళీ బిగ్ స్క్రీన్ పై బిజీగా మారిన నటి ఎవరైనా ఉన్నారు అంటే అది గ్లామరస్ యాంకర్ అనసూయ భరద్వాజ్ అని చెప్పొచ్చు.కాగా అనసూయ జబర్దస్త్ షో ద్వారా మంచి ఆదరణ అందుకుని సినిమా అవకాశాలు దక్కిచుకుంది.మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో "రంగస్థలం" సినిమాలో రంగమ్మత్త అనే గుర్తుండిపోయే పాత్ర చేసి సాలిడ్ బ్రేక్ ని అందుకుంది కానీ ఆఫ్ లైన్ లో మాత్రం ఆమె మంచి ఆదరణ అందుకోలేకపోయింది అని చెప్పాలి. మెయిన్ గా అనసూయ సోషల్ మీడియాలోకి వచ్చిన ప్రతిసారి ఏదొక కాంట్రవర్సీ వస్తుందని చెప్పడంలో సందేహమే లేదు.ఇష్యూ ఏదోక్క దానితో అనసూయ తన ట్విట్టర్ లో రచ్చ చేసి వెళ్ళిపోతుంది. సడెన్ గా మళ్ళీ బ్రేక్ తీసుకొని వచ్చి మళ్ళీ హైలైట్ అవుతుంది. దీనితో సోషల్ మీడియాలో మాత్రం అనసూయ అటెన్షన్ ని, కాంట్రవర్సీలుకి మాత్రమే కేరాఫ్ అన్నట్టుగా మారిపోయింది. కాగా అనసూయ తాను ఏం చేసినా అదే కరెక్ట్ ధనాన్ని అవతల వాళ్ళు అర్ధం చేస్కోట్లేదు అని నింద వాళ్ళ మీద వేసి తాను మాత్రమే పర్ఫెక్ట్ అనుకున్నట్టు ప్రూవ్ చేసే ప్రయత్నం చేస్తుంది అని నెటిజన్ అంటుంటారు.ఇప్పుడు సరిగ్గా ఇదే జరిగింది. ఆమె పై ఓ రీసెంట్ ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది."క్షమించాలి.. ఎందుకు మీకు ఆరోగ్యం బాగోలేదా? వాంతులు చేసుకున్నట్టు ఎమోజిస్ పెట్టారు, మీ బుర్ర పాడైనట్టు ఉంది" అన్న తరహాలో వెటకారంగా రిప్లై ఇచ్చింది. దీనితో ఇప్పుడు ఈమె రిప్లై కూడా వైరల్ గా మారింది. ఆమె చేసిందే అక్కడ క్రింజ్ అయితే దానిని కూడా సమర్థించుకోవడంతో నెటిజన్స్ మరింత ఫైర్ అవుతున్నారు. ఇలా చాలా కాలం తర్వాత వచ్చి మళ్ళీ అనసూయ సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యింది. కాగా ఇపుడు ఈమె భారీ చిత్రం అల్లు అర్జున్, సుకుమార్ ల కాంబినేషన్ లో చేస్తున్న పుష్ప 2 ది రూల్ సహా మరిన్ని ఇతర సినిమాలు చేస్తుంది. కాగా పుష్ప 2 ఈ ఏడాది డిసెంబర్ 6న రిలీజ్ కాబోతుంది.